క్లుప్తంగా

అయ్యప్ప ఆలయంలో హోమ పూజలు



పుష్పాలంకరణలో అయ్యప్పస్వామి

పొదిలి: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం హోమ పూజలను ఆలయ పూజారి మురళీ కృష్ణమాచార్యులు చేయించారు. స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో శ్రీగోదాదేవి రంగనాయకుల కల్యాణ ఉత్సవం జరిగింది. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. యక్కలి శేషగిరిరావు, వి.అనిల్, సభ్యులు వెలిశెట్టి నారాయణ, ఎస్.నాగేశ్వర రావు, భాస్కర్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ పరీక్ష ఏర్పాట్ల పరిశీలన

మార్కాపురం: ఈనెల 22న జరగనున్న కానిస్టేబుల్ రాత పరీక్ష కోసం మార్కాపురంలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్) శ్రీధర రావు శనివారం పరిశీలించారు. పరీక్షలు నిర్వహించే జార్జ్, కిట్స్, ఏ–1 గ్లోబల్, వి.హెచ్.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలను పలు ప్రయివేట్ డిగ్రీ కళాశాలను ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సీఐ బీమా నాయక్, ఎస్సైలు సుమన్, సువర్ణ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

తర్లుపాడు: తాము చదువుకున్న పాఠశాలలో 30 ఏళ్ల తరువాత అంతా ఒకచోట చేరి యోగ క్షేమాలు తెలుసుకోవటం అభినందనీయమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం తర్లుపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1991–92 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవటం సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధిలో భాగంగా నాలుగు లక్షల రూపాయలతో స్టేజీ ఆధునీకీకరించటం, గాంధీ విగ్రహానికి పైన శ్లాబ్ వేయటం అభినందనీయమన్నారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వడ్లమాని వీరయ్య, రిటైర్డ్ విద్యాశాఖ అధికారులు కృష్ణారెడ్డి, బసిరెడ్డి, రిటైర్ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, విలాసిని, పూర్వ విద్యార్థులు నబి, రసూల్, రామారావు, నారాయణ రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, సుమలత, అయోషా పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

దొనకొండ: సంక్రాంతి పండగ పురస్కరించుకుని శ్రీ విజయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త శిరిగిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

దర్శి: నగర పంచాయతీ పరిధిలోని శివరాజ నగర్ శివారులో పేకాడుతున్న ముగ్గురు జూదరులను దర్శి ఎస్సై రామకృష్ణ అరెస్ట్ చేశారు. వారి వద్ద ఉన్న రూ.1980 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.



మార్కాపురం: మొదటి బహుమతిని అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, పక్కన చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు



మార్కాపురం: కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి



మార్కాపురం: కుటుంబ సభ్యులలో కలిసి భోగి మంటలు వేస్తున్న జంకె వెంకట రెడ్డి

భోగ భాగ్యాల భోగి



గొట్లగట్టులో భోగిమంటలు



తాళ్లూరులో వేస్తున్న భోగి మంటలు



కొమరోలు : భోగి మంటలు వేస్తున్న దృశ్యం



కొమరోలు : చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న దృశ్యం



ముండ్లమూరు: రమణారెడ్డిపాలెంలో భోగి మంటలు వేస్తున్న యువకులు



కొనకనమిట్ల: ఇంటి ముందు రంగవల్లికలు



దొనకొండ: బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



కురిచేడు: కళ్యాణోత్సవంలో కోదండరామయ్య, సీతాదేవి ఉత్సవమూర్తులు



త్రిపురాంతకం వాసవి ఆలయ కూడలి వద్ద భోగి పండగ



పెద్దారవీడు: సంక్రాంతి రంగుల ముగ్గు



కొనకనమిట్ల: గాలి పటాలు ఎగురవేస్తున్న చిన్నారులు



పొదిలిలో భోగి కోలాహలం



బేస్తవారిపేట: గోదాదేవి, రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలు



దర్శి:ముంగిళ్లలో భోగి మంటలు

కొనకనమిట్ల: తెలుగు ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకొనే సంక్రాంతి సంబరాలు శనివారం భోగి మంటలతో ప్రాంభమయ్యాయి. పశ్చిమ ప్రాంతలో సండి నెలకొంది. తెల్లవారుజాము నుంచే మహిళలు తమ లోగిల్లను రకరకాల ముగ్గులు పెట్టి గొబ్బెమ్మలతో కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. పట్టణాల్లో చదువుతున్న, ఉద్యోగాలు చేస్తున్న వారు, కొత్త అల్లుళ్ల గ్రామాలకు రావడంతో పండగ సంబరాలు అంబరాన్ని తాకాయి.

మార్కాపురం: ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డిలు తమ నివాసాల వద్ద భోగి మంటలు వేశారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

మార్కాపురం: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ సీహెచ్ బాల మురళీ క్రిష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని నాయుడు బజారులో ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సతీమణి కల్పన ప్రారంభించారు. ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి వాషింగ్ మిషన్, మైక్రో వొవెన్, వెట్ గ్రయిండర్‌లను అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, పార్టీ కౌన్సిలర్లు బుశెట్టి నాగేశ్వరరావు, సిరాజ్, చంద్ర, నగేష్, డాక్టర్ కనక దుర్గ, దొడ్డ బాగ్యలక్ష్మి, హర్షిత, వన జాక్షి, లీలా వతి, ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, డాక్టర్ మక్బుల్‌బాష, మయూరి ఖాశిం, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: తెల్లవారు జామున హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలతో భోగ భాగ్యాలు, సిరి సంపదలతో ప్రజలతంగా ఆనందంగా ఉండాలని దేవుని ప్రత్యేక పూజలు చేసి ప్రార్థించారు.

బేస్తవారిపేట: చిన్నారులకు భోగిపళ్లు పోసి సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దలు ఆశీర్వదించారు. కోనపల్లె లక్ష్మీ తిరుమలనాథ స్వామి సంక్రాంతి బ్రహోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పందిళ్లపల్లె సుఫల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

దర్శి: ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. గుమ్మడి కాయలు, పులగం వంటి వంటకాలు తయారు చేసుకున్నారు. డీవైఎఫ్ఐ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో ఆటలు, ముగ్గులు పోటీలు శనివారం జరిగాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుకు కేవీ పిచ్చయ్య, సీఐటీయూ నాయకులు నారాయణ, రంగారావు, నాగరాజు పాల్గొన్నారు.

పెద్దారవీడు: తెల్లవారుజామున పనికిరాని కలప, కర్రలు, మొద్దులు, తదితర వస్తువులను భోగి మంటల్లో వేసి యువకులు, చిన్నారులు, పెద్దలు సంబరాలను ఆనందోత్సవంగా జరుపుకున్నారు. ఆదివారం సంక్రాంతి రోజు పితృదేవతలకు తర్పణలు ఇవ్వడంతో పాటు వారి పేరు మీద దుస్తువులను స్వామి వారి వద్ద పెట్టడం పరిపాటి.

పెద్దదోర్నాల: హరిదాసుల హరినామస్మరణ కీర్తనలు, నృత్యాలు అందరినీ అలరించాయి. ఎంపీపీ గుమ్మా పద్మజ, జెడ్పీటీసీ సభ్యురాలు డుమావత్ లతాబాయి, సర్పంచ్ చిత్తూరి హారిక మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదాదేవి శ్రీ రంగనాథస్వామి వార్ల కళ్యాణమహోత్సవాన్ని శనివారం భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కమనీయ దృశ్యాలు వీక్షించేందుకు భక్తులు భారీగా బారులు తీరారు.

త్రిపురాంతకం: దూర ప్రాంతాల్లోని వారు సొంతూళ్లకు రావడంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. కొత్త దుస్తులు దరించిన విద్యార్థులు, యువతి యువకులు భోగి మంటల వద్దకు చేరుకుని స్నేహితుల పలకరింపులు, శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

దొనకొండ: వెంకటాపురంలో భోగి పండగ సందర్భంగా శనివారం గ్రామస్తులు మూకుమ్మడిగా ముగ్గుల పోటీలు, స్లో బైక్ నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి ముగ్గుల పోటీలను తిలకించారు. గెలుపొందిన విజేతలకు ఎంపీపీ, గ్రామ సర్పంచ్ తోట చెన్నమ్మ బహుమతులు పంపిణీ చేశారు.

తాళ్లూరు: గొబ్బెమ్మలు, రంగవల్లులు, డూడూ బసవన్నల హడావుడితో అడపడుచుల సంప్రదాయాలతో కళకళలాడాయి. బంధువుల రాక పోకలతో పల్లెలు కళకళ లాడాయి.

కొమరోలు: దేవాలయాల్లో భక్తులు కిక్కిరిశారు. సాయంత్రం వేళ బొమ్మల కొలువు ఏర్పాటు చేసి చిన్నారులకు భోగిపండ్లను పోశారు.

కురిచేడు: ధనుర్మాసం భోగి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీ కోదండరామాలయంలో గోదాదేవి కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

ముండ్లమూరు: యువకులు, మహిళలు ఉత్సాహంగా భోగి మంటలు వేసుకొంటూ ఆనందంగా గడిపారు. మహిళలు ముంగిళ్లలో ముగ్గులు వేసి అలంకరించారు

తాళ్లూరు: రామభద్రాపురం శ్రీ కోదండ రామాలయంలో శనివారం భోగి పండగను పురస్కరించుకుని గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

మార్కాపురం టౌన్: పట్టణంలోని వైష్ణవాలయాలల్లో గోదాదేవి కళ్యాణాన్ని నిర్వహించారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆండాళ్ల అమ్మవారిని గోదాదేవిగా పలకరించారు. గుండ్లకమ్మ నది ఒడ్డున ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించారు.



పెద్దారవీడులో భోగి మంటలు



పెద్దదోర్నాలలో భోగి మంటల వద్ద మండల ప్రజలు..



పెద్దదోర్నాలలో హరిదాసు హరినామస్మరణలు



దర్శి: లెమన్ స్పూన్ ఆటల పోటీల్లో పాల్గొన్న చిన్నారులు



దర్శి:ముంగిళ్ళలో ముగ్గులు వేస్తున్న దృశ్యం

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం



త్రిపురాంతకంలో కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం చేస్తున్న నాయకులు

త్రిపురాంతకం: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న లోకేష్ బాబుకు వైద్యసేవల నిమిత్తం ప్రతి నెలా 12 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య తెలిపారు. రాజుపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగరాజు, క్రాంతిల కుమారుడు లోకేష్ గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రాచగొర్ల సుశీల భర్త ఆర్‌వీ పిచ్చయ్యను ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు యల్లారెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో చదువుపై ఆసక్తి



బీకే పాడులో విజేతలకు ఇస్తున్న బహుమతులు

తాళ్లూరు: విద్యార్థులకు పుస్తక పఠనంతో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని యూటీఎఫ్ సీనియర్ బాధ్యులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రిటైర్డు ఎస్ఏ ఎస్. అంజిరెడ్డి అన్నారు. బొద్దికూరపాడు బీడీసీఎల్ గ్రంథాలయం ఆధ్వర్యంలో భోగి సందర్భంగా శనివారం చిన్నారులకు ముగ్గుల పోటీలు, వ్యాసరచన, క్విజ్, వ్యాస రచన, పరుగు పందేలు నిర్వహించి బహుమతులు అందించారు. గ్రంథాలయ నిర్వాహకురాలు వై. పద్మావతి, ప్రధానోపాధ్యాయుడు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, యోగిరెడ్డి, వేణు, మాధవ రెడ్డి, సూరా రెడ్డి పాల్గొన్నారు.

ఆనందాశ్రమంలో ధనుర్మాస వ్రతం



వ్రతంలో కూర్చున్న దంపతులు

దొనకొండ: స్థానిక అడ్డరోడ్డు కూడలిలోని ఆనంద ఆశ్రమంలో ధనుర్మాస వ్రతం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సతీ సమేతంగా వ్రతంలో కూర్చుని పంచామృత అభిషేకాలు, అష్టోత్తర సహస్రనామ అర్చనలు నిర్వహించారు. భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు పంచారు. పెదన్నపాలెం గ్రామానికి చెందిన సానికొమ్ము చిన్నగాలిరెడ్డి అన్నదానం చేశారు.

కోడిపందెం జూదరుల అరెస్టు

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీ సిద్ధాయపాలెంలో సంక్రాంతి సందర్భంగా కోడి పందెం నిర్వహించిన 7గురిని ఎస్ఐ సైదుబాబు శనివారం అరెస్టు చేశారు. సమాచారం మేరకు తమ సిబ్బందితో వెళ్ళి వారి వద్ద నుంచి రూ.3,370 స్వాధీనం చేసుకున్నారు. దర్శి సబ్ కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నలుగురు ..

ముండ్లమూరు: పోలవరం సమీప పొలాల్లో శనివారం పేకాటాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరావు తెలిపారు. 5180 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

రైల్వే ఉద్యోగాలకు ఇద్దరు ఎంపిక

మార్కాపురం టౌన్: రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో మార్కాపురం పట్టణానికి చెందిన ఇద్దరికి రైల్వే మేనేజర్ (గార్డ్) ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన ఉప్పు సుదర్శన్, వి.శ్రీనివాస్‌రెడ్డిలు ఎంపికనైట్లు శిక్షణ ఇచ్చిన మార్కాపురం ఎస్‌బీఐ బ్యాంక్ ఉద్యోగి కాశిరెడ్డి తెలిపారు. సుదర్శన్ తల్లిదండ్రులు శ్రీనివాసులు, పద్మావతి పండ్ల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈనేపథ్యంలో తమ కుమారుడు రైల్వే గార్డ్‌గా ఎంపిక కావటం పట్ల ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేస్తూ కాశిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ క్రీడలు నిర్వహించటం అభినందనీయం



కబడ్డీ క్రీడాకారులతో ఎమ్మెల్యే కేపీ

కొనకనమిట్ల: సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడలు నిర్వహించి సంప్రదాయలను కొనసాగించటం అభినందనీయమని మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం గొట్లగట్టులో చేపట్టిన ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి ప్రాంభించారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ ఆటల పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ముందుగా గొట్లగట్టు వైఎస్సార్ సీపీ నాయకులు ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటకొండయ్య, పోటీల నిర్వాహకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, నాయకులకు పూలతో స్వాగతం పలికారు. బస్టాండ్ సెంటర్ నుంచి క్రీడా ప్రాంగణం వరకు మేళతాళాలతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి పెదవెంకటయ్య, గోనుగుంట్ల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నాగం చినబాలగురవయ్య, వార్డు సభ్యులు ఉబ్బరపు చినకాశయ్య, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వర రావు, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు అనుకు ఏడుకొండలు, నాగం ప్రసాద్, పోలసాని నారాయణరెడ్డి, సర్పంచ్‌లు పాలూరి వెంకటేశ్వర్లు, పెదరామిరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ముంపు గ్రామాల బాధితులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మార్కాపురం టౌన్: వెలుగొండ ముంపు గ్రామాల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రభుత్వానికి విన్నవించారు. శనివారం మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం ముంపు గ్రామాల ప్రజలు సర్వం త్యాగం చేస్తున్నారన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్– ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. 2023 ఆగస్టు లోపు 18 సంవత్సరాలు నిండిన యువకులను పరిగణలోనికి తీసుకుని పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని, ప్రతిసారీ గజెట్‌లో మార్చవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీఎం నాయకులు ఆంజనేయులు, హనీఫ్, గాలి వెంకట రామిరెడ్డి, సోమయ్య, రఫీ, బాల నాగయ్య పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పర్సు చోరీ

మార్కాపురం టౌన్: పట్టణానికి చెందిన సుధీర్‌బాబు శనివారం ఉదయం గ్రామానికి వెళ్లేందుకు బస్టాండ్‌కు వెళ్లాడు. కాసేపటి తర్వాత జేబులో ఉన్న పర్సు కనిపించలేదు. అందులో పది వేల నగదు ఉందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు టుటౌన్ ఎస్సై సువర్ణ తెలిపారు.